# కర్ర సాము

రక్షణ కొరకు పూర్వం కర్రసాము విద్యను నేర్చుకొనేవారు. ఆస్థిని, గుడులను, జమీందారులను రక్షించుటకు కర్రసాము చేయువారని నియమించేవారు. కాలక్రమేణ పోలీసు, మిలటరీ వ్యవస్థలు వచ్చినతరువాత వీరి సేవలను ఉపయోగించుకొనుట తగ్గింది. అందువలన ప్రస్తుతం ఈ కళ ఒక విద్యగా, ఒక క్రీడగా కొన్ని కులాలవారి వద్ద రక్షణ పొందుతోంది. గ్రామాలలో అమ్మవారి ఉత్సవాలలో, కొన్ని కులాల వారి పెళ్లి ఊరేగింపులలో యిప్పటికీ కర్రసాము ప్రదర్శిస్తున్నారు. కృష్ణా, గుంటూరు, తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాలలోని కొన్ని గ్రామాలలో ఇప్పటికి ఈ విద్యకు ఆదరణ ఉంది. క్రొత్తవారు కూడా నేర్చుకొంటున్నారు.



కర్ర సాముకు ప్రక్కవాద్యాలుగా డప్పగానీ, తాషాగానీ వాడుదురు. ఎందుకనగా ఆ వాద్యాలు చేయు శబ్దాలు ఎక్కువ ఉత్సాహభరితాలుగా ఉండుటవల్ల.

కర్రసాములో రకరకాలు విన్యాసాలున్నాయి. ఒకనిపై ముగ్గురు లేక నలుగురు కలియబడుట వారిని ఒక్కడే ఎదుర్కొనుట. కర్ర చివరన మంటలతో కొట్లాడుకొనుట మొదలైనది. కర్రసామునకు ఉపయోగించునది ౨ అంగుళాలపొడవు మరియు 1/2 చుట్టుకొలతగల బాణాకర్ర. వెదురు, కందురు కర్రలను కర్రసాముకు వాడుతారు.

ఇప్పటికీ వీరముష్టి, దొమ్మర, హరిజన నాయక కులస్థులు కర్రసాము నేర్చుకొని ప్రదర్శనలు చేస్తున్నారు.